మనం TELUGU DAILY RNI/APTEL/26/A3829 Gmail: prabhamanam@gmail.com
మంగళవారం 30-06-2026

## పీర్ల స్వాములకు లక్ష రూపాయల విలువైన వంట సామాన్లు విరాళం



**తుగ్గలి, జూన్ 29 ( ప్రభ మనం న్యూస్):** మండల పరిధిలోని శభాష్‌పురం గ్రామంలో పీర్ల స్వాముల పట్ల భక్తి, సేవాభావంతో గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు టి. రంగస్వామి, వీఆర్ఏ టి. శేఖర్‌లు ముందుకు వచ్చారు. పీర్ల స్వాముల సేవా కార్యక్రమాల కోసం సోమవారం సుమారు లక్ష రూపాయల విలువైన వంట సామాన్లను విరాళంగా అందజేశారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే మొహరం వేడుకల్లో పాల్గొనే భక్తులకు, పీర్ల స్వాముల సేవలకు ఈ సామాన్లు ఉపయోగపడతాయని వారు తెలిపారు. గ్రామ సంప్రదాయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల తమకు ఉన్న గౌరవంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. విరాళం అందించిన టి. రంగస్వామి, టి. శేఖర్‌లను గ్రామస్థులు, పీర్ల స్వాముల భక్తులు అభినందించారు. వారి సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.

## రాంపల్లిలో భక్తిశ్రద్ధలతో కాశిరెడ్డి నాయన 21వ ఆరాధన ఉత్సవాలు



**తుగ్గలి జూన్ 29 ( ప్రభ మనం న్యూస్):** మండలం పరిధిలోని రాంపల్లి గ్రామంలో ఉన్న కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో సోమవారం కాశిరెడ్డి నాయన 21వ ఆరాధన ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆశ్రమానికి చేరుకొని కాశిరెడ్డి నాయనను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశ్రమంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కాశిరెడ్డి నాయన ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. ఉత్సవాల సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

## ఓటర్ల పరిశీలనలో పాల్గొన్న వైసీపీ నేత చెక్క శ్రీను



**తుగ్గలి, జూన్ 29 ( ప్రభ మనం న్యూస్):** మండల పరిధిలోని చిన్న జొన్నగిరి గ్రామంలో జరుగుతున్న ఓటర్ల పరిశీలన కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత చెక్క శ్రీను సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడాలని, అలాగే అనర్హుల పేర్లు తొలగించే ప్రక్రియ పారదర్శకంగా జరగాలని అన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేందుకు ఓటర్ల జాబితాను పరిశీలించుకోవాలని కోరారు. గ్రామ స్థాయిలో జరుగుతున్న ఓటర్ల పరిశీలన ప్రక్రియను పరిశీలించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ పెండేకల్లులో ఘనంగా ప్రారంభమైన సహకార వారోత్సవాలు





**తుగ్గలి, జూన్ 29 ( ప్రభ మనం న్యూస్):** మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్‌లో సోమవారం సహకార వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సహకార శాఖ ఏర్పడి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మారెళ్ళ అశోక వ్యవసాయ ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సీఈఓ మనోహర్ నాయుడు, కార్యదర్శి మధుసూదన్ నాయుడు, డైరెక్టర్లు రాంపల్లి శ్రీనివాసులు, బొందిమడుగుల మోహన్ యాదవ్‌లు సహకార జెండాను ఆవిష్కరించారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘాలు రైతుల అభివృద్ధికి ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. రైతులకు రుణ సౌకర్యాలు, వ్యవసాయ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో సహకార సంఘాలు ముందుంటున్నాయని పేర్కొన్నారు. సహకార వారోత్సవాల సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల్లో రైతులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సిబ్బంది, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పరుగు పందెంలో యువకుడు..!!

**ఆ..గ్రామంలో 5,ఏళ్ల నుండి ఒకే యువకుడే పట్టు....**

**నాగయ్య గారి బాలరాజు**



**పెద్దకడబూరు,జూన్,29,ప్రభ మనం:** మండల పరిధిలోని చిన్నకడబూరు గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా ప్రతియేట గ్రామంలోని యువకులు పెద్ద ఎత్తున రన్నింగ్ రేస్ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది ఈ సంవత్సరం ఏరువాక పౌర్ణమి సందర్భంగా పరుగు పందెంలో నాగయ్య గారి బాలరాజు ౦/శీ నాగయ్య గారి ఈరన్న మొదటి విజేతగా నిలవడం జరిగినది గత ఐదు సంవత్సరాలుగా చీ బాలరాజు మొదటి విజేతగా గెలుపొందడం జరుగుతూ వచ్చినది,ఈ పండుగ సందర్భంగా గ్రామంలోని పిల్లలు పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని పండుగను అధిక ఉత్సాహంతో జరుపుకోవడం జరిగినది.

## సహకార వారోత్సవాలకు శ్రీకారం చుట్టిన సీఈఓ గిడ్డయ్య

**రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తాం -- సీఈఓ గిడ్డయ్య**



**తుగ్గలి జూన్ 30: ( ప్రభామనం న్యూస్):** తుగ్గలి మండల పరిధిలోని ఉప్పర్లపల్లె ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో జూన్ 29 నుంచి జూలై 7 వరకు నిర్వహించనున్న సహకార వారోత్సవాలను సోమవారం సొసైటీ కార్యాలయంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం సీఈఓ గిడ్డయ్య సహకార పతాకాన్ని ఆవిష్కరించి వారోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సీఈఓ గిడ్డయ్య మాట్లాడుతూ, వారోత్సవాల సందర్భంగా రైతులకు వ్యవసాయ రుణాలు, పంట బీమా, సహకార సంఘాల సేవలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు. అలాగే గ్రామాల్లో నిర్వహించే రచ్చబండ కార్యక్రమాల ద్వారా రైతుల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని సీఈఓ గిడ్డయ్య తెలిపారు. రైతులు ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు

## ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు





**మంత్రాలయం జూన్ ,29,మనం న్యూస్ :** నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి గ్రామ దేవతలకు ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు పిండి వంటలు చేసి అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.రైతులు వృషబాలను తుంగభద్ర నది లో స్నానాలు చేయించి వివిధ రకాల రంగు రంగుల ను వేసి సుందరంగా అలంకరించారు. సాయంత్రం సంత మార్కెట్ మైదానంలో టీడీపీ సీనియర్ నాయకులు పన్నగా వెంకటేష్ స్వామి , పూజారి వ్యాసరాజస్వామి ఎంపిటిసి బోయ వెంకటేష్ , టీడీపీ పట్టణ అధ్యక్షుడు వరదరాజు మాజీ సర్పంచ్ భీమయ్య , గ్రామ పెద్దలు సమక్షంలో వృషబాలను పారువేట ఉత్సవాలను ప్రారంభించారు. ఈ పారువేట లో గ్రామానికి చెందిన తెలుగు కురువ నర్సిరెడ్డి కు చెందిన వృషబాలు గెలుపొందాయి. వ పారవేటలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ దస్తగిరిబాబు అధ్వర్యంలో ఎస్సై మల్లికార్జున పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. అలాగే మండలంలోని మాలపల్లి, పి తాండ, సుంకేశ్వరి, చెట్ని పల్లి, వగరూరు, తిమ్మాపురం, సూగురు తదితరులు గ్రామాలలో ఏరువాక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, వైసీపీ నాయకులు గ్రామ ప్రజలు , పోలీసు సిబ్బంది ఉన్నారు.

## జడ్పీ హైస్కూల్ విద్యార్థినులకు రిబ్బన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అల్లూరి వెంకటపతి రాజు



**కౌతాళం జూన్ 29 మనం ప్రభ న్యూస్:** నేడు కౌతాళం జడ్పీ హైస్కూల్ నందు విద్యార్థినులకు రిబ్బన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కౌతాళం సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు గారు. దాదాపు 600 మంది విద్యార్థినులకు రిబ్బన్ల పంపిణీ చేసిన అల్లూరి వెంకటపతి రాజు మరియు టిడిపి నాయకులు.అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయుల బోధన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు మరియు విద్యార్థులు క్రమశిక్షణ విధానాన్ని అలవర్చుకోవాలని తెలిపారు.అనంతరం మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు మరియు వంట సిబ్బందికి భోజన నాణ్యత మరింత మెరుగుపడాలని అప్పుడే విద్యార్థులు పౌష్టికంగా ఉండి చదువులపై శ్రద్ధ వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్ గారు, కౌతాళం టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజానందు గారు, తెలుగు యువత నాయకులు గొట్టయ్య, లింగేష్, అమ్ముවలి, 108 ఈరన్న, జగ్గా రామాంజి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తుగ్గలి మండలానికి మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలి

**డీఈఓకు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ మండల కన్వీనర్ అద్దంకి నాగార్జున యాదవ్**



**తుగ్గలి, జూన్ 29 ( ప్రభ మనం.న్యూస్):** తుగ్గలి మండలంలో ప్రభుత్వ మోడల్ స్కూల్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ మండల కన్వీనర్ అద్దంకి నాగార్జున యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుగ్గలి మండలంలో 21 గ్రామ పంచాయతీలు, 53 గ్రామాలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క ప్రభుత్వ మోడల్ స్కూల్ కూడా ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్నారు.మండలంలోని పేద,మధ్యతరగతి విద్యార్థులు నాణ్యమైన విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తుగ్గలి మండల కేంద్రంలోనే ప్రభుత్వ మోడల్ స్కూల్‌ను ఏర్పాటు చేసి, ఆధునిక విద్యా సౌకర్యాలు కల్పించాలని డీఈఓను కోరారు. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయం తీసుకునేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## ఏరువాక పౌర్ణమి పండుగ సందర్భంగా ముగతి గ్రామంలో ముందస్తు తాగునీటి ఏర్పాట్లు

**బుట్టా రేణుక చొరవ, బుట్టా శివ నీలకంఠ ఆదేశాలతో బుట్టా ఫౌండేషన్ సేవల**





**నందవరం,జూన్,29, ప్రభ మనం:** మండలంలోని ముగతి గ్రామంలో ఏరువాక పౌర్ణమి పండుగ సందర్భంగా గ్రామస్తులకు ఎటువంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యగా బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయడం జరిగింది.బి ముగతి గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీ విరూపాక్షి రెడ్డి గారి అభ్యర్థన మేరకు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక గారు వెంటనే స్పందించి గ్రామ ప్రజల అవసరాన్ని గుర్తించారు. అనంతరం బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ గారికి విషయం తెలియజేయగా, ఆయన ఆదేశాల మేరకు బుట్టా ఫౌండేషన్ ద్వారా వెంటనే మంచినీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు పండుగ రోజుల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, అవసరం రాకముందే స్పందిస్తూ ముందస్తు చర్యలు తీసుకోవడం బుట్టా ఫౌండేషన్ సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలిచింది. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలిచి, పండుగ ఆనందాన్ని రెట్టింపు చేసిన శ్రీమతి బుట్టా రేణుక గారు, శ్రీ బుట్టా శివ నీలకంఠ గారికి ముగతి గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సేవను బాధ్యతగా భావిస్తూ, ప్రతి సమస్యకు వేగంగా స్పందిస్తూ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్న బుట్టా ఫౌండేషన్ మరోసారి తన సేవా తత్వాన్ని చాటుకుందని గ్రామ పెద్దలు, యువత, మహిళలు కొనియాడారు.

## బీసీ కాలనీ రోడ్డు సమస్య పరిష్కారానికి కీలక ముందడుగు

**తుగ్గలి నవీన్ రెడ్డి చొరవతో రోడ్డు సర్వే పూర్తి**



**తుగ్గలి, జూన్ 29 ( ప్రభ మనం న్యూస్):** తుగ్గలి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గత 30 ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కార దిశగా కీలక ముందడుగు పడింది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని తుగ్గలి నవీన్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించగా, వెంటనే స్పందించిన జిల్లా యంత్రాంగం రోడ్డు సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించింది. ఆ మేరకు సోమవారం సర్వేయర్ నిషాత్ ఆధ్వర్యంలో బీసీ కాలనీలో రోడ్డు సర్వే విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుగ్గలి నవీన్ రెడ్డి స్వయంగా సర్వే పనులను పరిశీలించి, ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రోడ్డు నిర్మాణాన్ని ఆలస్యం చేయకుండా త్వరితగతిన ప్రారంభించాలని సంబంధిత అధికారులను కోరారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే బీసీ కాలనీ ప్రజల రాకపోకలకు ఉన్న ఇబ్బందులు తొలగి, కాలనీ అభివృద్ధికి దోహదపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బంగారప్ప, టైలర్ శ్రీను, బ్రహ్మయ్య, గ్యాస్ రామాంజి, ఓంకారప్ప, ఆటో శేఖర్, సాలప్పతో పాటు బీసీ కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయమునకు విరాళం అందజేత



**కౌతాళం, జూన్,29,ప్రభ మనం:** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఉరుకుంద గ్రామంలో వెలిసిన శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయానికి ఆదోని వాస్తవ్యులైన శ్రీ దీ. రాజా రఘువీరా రెడ్డి గారు శ్రీ స్వామివారి దర్శనం కొరకు పాలక మండలి తీర్మానం మేరకు సంవత్సరంలో ఒక రోజు దర్శనమునకు 5 మందికి గాను రూ, 1,15,000/- రూపాయలు చెల్లించి ఉన్నారు. వారికి శ్రీయుత ఉప కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి శ్రీమతి ఖ. వాణి గారి చేతుల మీదుగా బాండ్ పేపర్ ఇచ్చి శ్రీ స్వామివారి దర్శనం కల్పించి వారికి శ్రీ స్వామివారి శేష వస్త్రములు మరియు లడ్డు ప్రసాదములు అందజేయడమైనది.

